తత్వశాస్త్ర సూత్రాలు.. పర్యావరణ ప్రగతికి మార్గాలు

గ్రూప్-1 ప్రత్యేకం
జనరల్ ఎస్సే

భారతీయ తత్వ శాస్త్రం-పర్యావరణ చైతన్యం

- 2024 సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలంలో అత్యంత అసాధారణమైన వాతావరణ వైపరీత్యాలు సమాజాన్ని కల్లోలితం చేసినట్లు ఇటీవల ఓ అధ్యయనం తెలిపింది.
- ఈ వైపరీత్యాల బారిన పడి మూడు వేల మంది వరకు ప్రాణాలు కోల్పోయారు.
- మౌలిక వసతులకు, వ్యవసాయానికి తీవ్ర నష్టం కలిగింది.
- ప్రధానంగా మధ్యప్రదేశ్‌లో తరచుగా ఈ తరహా వైపరీత్యాలు చోటుచేసుకున్నాయి.
- కేరళలో ఏర్పడిన వైపరీత్యం భారీ సంఖ్యలో ప్రాణాలను బలిగొంది.
- 2024 వాతావరణపరంగా ఎన్నో రికార్డులను నెలకొల్పింది. 1901 తర్వాత అత్యధిక ఉష్ణోగ్రతలు రికార్డు చేసిన అత్యంత పొడి వాతావరణం గల నెలగా జనవరి రికార్డులకెక్కింది.
- ఈ నేపథ్యంలో వైపరీత్య స్పందన వ్యవస్థలు మరింత ఏర్పడాల్సిన తక్షణ అవసరాన్ని ఆ నివేదిక నొక్కి చెప్పింది.
- అధిక స్థాయిలో వెలువడుతున్న వ్యర్థాల నుంచి రక్షణ కల్పించే వ్యవస్థలు ఏర్పాటు కావాలని పిలుపునిచ్చింది.
- భారతీయ సంప్రదాయం పర్యావరణ చైతన్యాన్ని అలవరచుకునేందుకు కావాల్సిన ఎన్నో విలువైన ఆలోచనా ధోరణులు ఆవిష్కరిస్తుంది.
- ప్రధానంగా మానవాళి జీవిత, నైతిక బాధ్యతలన్నీ ప్రకృతితో ముడిపడి ఉంటాయని బోధిస్తుంది.

తత్వశాస్త్ర పునాదులు

- మానవులు మానవేతర జీవజాలం మధ్య సహజీవనానికి మార్గదర్శక సూత్రంగా ఉంటుంది.
- పర్యావరణానికి గల సునిశిత స్వభావాన్ని అర్థం చేసుకున్న ప్రాచీన భారత తత్వవేత్తలు పర్యావరణ పరిరక్షణ మానవుని ప్రాథమిక కర్తవ్యంగా గుర్తించారు.
- మౌఖిక బోధనల సంప్రదాయం ఆచరణీయతకు ప్రాధాన్యం ఇవ్వగా రచనా సంప్రదాయం విశ్వాన్ని సర్వసమగ్రంగా, వ్యవస్థాత్మకంగా విశ్లేషించడానికి ప్రాధాన్యం ఇచ్చింది.
- ప్రాచీన భారతీయ గ్రంథాల ప్రకారం మానవ శరీరం కూడా మరణానంతరం కుళ్లిపోయి ప్రకృతిలో కలిసిపోయే పదార్థాలతోనే నిర్మాణమైంది. అందుకు తొమ్మిది తత్వాలు దోహదపడతాయి. అవి భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం, కాలం, దిశ, మస్తిష్కం, నేల.
- ఇవన్నీ దశలవారీగా ఉద్భవించాయని భారత పురాణాలు చెబుతున్నాయి. అందులో భూమి, నీరు, ఆకాశం తొలి దశలో.. జలచరాలైన జంతువులు, పక్షులు రెండో దశలో.. తదుపరి దశలో గాలి, చివరగా అగ్ని ఆవిర్భవించాయి.
- జీవులకు గల జీవ, నిర్జీవ స్వభావాన్ని బట్టి చూస్తే పర్యావరణాన్ని అన్నింటి కంటే అతీతమైనదిగా భారత తత్వశాస్త్రం పరిగణిస్తుంది.
- ఈ ప్రపంచంలో పరస్పర ఆధారనీయత అత్యంత కీలకం. ఈ సిద్ధాంతం ప్రకారం పర్యావరణాన్ని దయాపూరితమైన ఆవాసంగాను పరిగణించవచ్చు.

పర్యావరణ విలువల చారిత్రక స్వభావం

- అతి స్వల్పమైన పర్యావరణ సమస్యలకు మన శాస్త్రాలు నిర్దిష్ట పరిష్కారాలు చూపించాయి.
- ప్రాచీన, మధ్యయుగం రోజుల్లో ప్రకృతిని ఎంతగానో ఆరాధించేవారు. పర్యావరణ నైతిక విలువలు కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాలేదు. రోజువారీ జీవనంలో భాగంగా ఇమిడిపోయి సగటు ప్రజలు, పాలకుల చర్యలను ప్రభావితం చేశాయి.
- క్రీస్తు పూర్వం 3వ శతాబ్దంలో అశోక చక్రవర్తి నిర్మించిన స్థూపాలు, శిలా శాసనాలు దేశంలో నెలకొన్న పర్యావరణ చైతన్యానికి చారిత్రక ఆధారంగా నిలుస్తున్నాయి.
- బహిరంగ ప్రదేశాలు, యాత్రా స్థలాల్లో నాటించిన ఈ శాసనాలు చెట్ల నరికివేతను నిషేధించడమే కాకుండా ఉల్లంఘించిన వారికి శిక్షలను నిర్దేశించాయి.
- అడవుల నిర్మూలన, పర్యావరణ కాలుష్యం, వ్యాధుల మధ్య గల సంబంధాన్ని ప్రముఖంగా ప్రస్తావించాయి.
- బీహార్‌లోని రామ్‌పుర్వాలో లభించిన శిలా శాసనం (5) పర్యావరణ సంరక్షణకు తొలి కాలం నాటి ఆధారంగా నిలుస్తుంది. ఆ శాసనంలో పర్యావరణపరమైన ఆదేశాలున్నాయి.
- సంరక్షించాల్సిన జీవజాలాన్ని మూడో శతాబ్దం నాటి శాసనంలో ప్రస్తావించడంతో పాటు వాటి వధ ఇతర రకాల హానికర చర్యలను నిషేధించింది.
- అడవుల సంరక్షణను ప్రోత్సహించి వాటిని జీవజాలానికి అత్యంత కీలకమైన ఆవాస ప్రాంతాలుగా గుర్తించింది.
- మత్స్య సంపదకు సంబంధించి ఈ శాసనంలో ఒక ఆదేశం ఉంది. సంతానోత్పత్తి కాలంలో చేపలను సంరక్షించడం తప్పనిసరి అని అది ఆదేశిస్తుంది.
- జీవజాల పరిరక్షణకు ఇచ్చిన ప్రాధాన్యం ఆ కాలంలోనే అసాధారణమైనదిగా దాన్ని నిలిపింది.

భారతీయ తత్వశాస్త్రం పర్యావరణాన్ని ఒక జడ పదార్థంగా కాకుండా ప్రగతిశీలమైనదిగా పరిగణించింది. చారిత్రకంగా భారత సంస్కృతి ప్రాచీన గ్రంథాల్లోని నైతిక మార్గదర్శక సూత్రాల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రబోధించింది. ప్రకృతిని పూజార్హత గల పవిత్రమైన అంశంగా చూసింది. సుస్థిరత, సామరస్యపూర్వక జీవనం వైపు నడిపించే అంశాలు తదితర వివరాలు సంక్షిప్తంగా..

ప్రకృతితో పవిత్ర బంధం

- భారత తత్వశాస్త్రం ప్రకృతిని మానవాళికి ఉపయోగకరమైన వనరుగా మాత్రమే చూడలేదు. ఆరాధనీయమైన పవిత్ర విభాగంగా పరిగణించింది.
- ప్రకృతి, భగవంతుడి బంధం పట్ల యావత్ ప్రపంచ అభిప్రాయాన్ని వేదాలు, ప్రాచీన శాసనాలు ప్రస్తావించాయి.
- ప్రకృతి పట్ల కర్తవ్య దీక్షతో వ్యవహరించాలని, మానవాళి సామరస్యపూర్వకంగా జీవించాలని అవి ప్రబోధిస్తున్నాయి.
- ప్రకృతి అనేది మానవ వినియోగానికి ఉపయోగపడే వస్తువుగా భిన్న వైఖరిని పాశ్చాత్య దేశాలు అనుసరిస్తాయి.
- పాశ్చాత్య ప్రపంచంలో స్టెవార్డ్‌షిప్ సంప్రదాయంగా పరిగణించే మైనారిటీ వర్గం ప్రకృతి పట్ల మానవులు బాధ్యత వహించడాన్ని పవిత్ర కార్యంగా ప్రచారం చేస్తూ ఉంటుంది.
- భారత తత్వశాస్త్రం పశువులు, వృక్షాలకు మానవ స్వభావాన్ని ఆపాదిస్తూ ఉంటుంది.
- ప్రాచీన ఆరాధనల్లో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. పశుపతి మహాదేవ్‌ను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు.
- పంచతంత్ర కథల్లో నైతిక సందిగ్ధాలు ఏర్పడిన సందర్భాల్లో జంతువులకు మానవ రూపం కల్పించి నైతిక విలువలు బోధించారు.
- గోవులను, వృక్షాలను ఆరాధించారు. దేవతా స్వరూపాలకు జంతువులతో బంధం ఏర్పరిచారు. ఆ రకంగా జీవజాలంలోని అన్ని విభాగాలకు విలువను ఆపాదించడం భారతీయ సంస్కృతిలోని విశిష్టత.
- ప్రాచీన గ్రంథాల్లో లోతుగా పాదుకుపోయిన తత్వశాస్త్రం మానవులు, ప్రకృతి మధ్య సామరస్యానికి పెద్దపీట వేసింది.
- ప్రాకృతిక ప్రపంచంలో మానవులు అంతర్భాగమేనని, వారు ఏ విధంగాను ఇతర ప్రాణుల కంటే భిన్నం కాదని బోధిస్తుంది.
- సృష్టి అనే కాన్సెప్ట్‌లో ఇదంతా ఇమిడి ఉంది.
- ప్రకృతితో సామరస్యపూర్వకంగా జీవించే విషయంలో బౌద్ధమత వైఖరి నుంచి స్ఫూర్తి పొందుతాం. ప్రాణికోటి పట్ల గౌరవం, ఆరాధనా భావం విషయంలో బౌద్ధమత వైఖరి పర్యావరణ పరిరక్షణకు మార్గం చూపుతుంది.
- జైన మత సిద్ధాంతం కూడా పర్యావరణ సామరస్యాన్ని బోధిస్తుంది. 'హింసించాలని, కొట్టాలని లేదా చంపాలనే భావాలు మనసులో ఉన్న జీవులు మీరు' అని ఆ సిద్ధాంతం అంటుంది.
- జైన మతం ప్రాణికోటి అంతటినీ సమానంగా పరిగణిస్తుంది. ఈ ప్రపంచంలోని మానవుడు, పశువు, మొక్కలన్నింటిలో ఆత్మ ఉంటుందని, అందుకే అల్ప ప్రాణులైనా, ఉన్నత ప్రాణులైనా అన్నింటినీ గౌరవించాలని బోధిస్తుంది.
- తత్వశాస్త్రానికి మూలమైన ఉపనిషత్తులు మానవులకు, పర్యావరణానికి గల అనుబంధాన్ని పరస్పర అనుసంధానత కోణంలో చూస్తాయి.
- ఇందులో ఐదు భాగాలుంటాయి. అవి: భూమి, నీరు, అగ్ని, వాయువు, అంతరిక్షం. ఇవి మానవాళి మనుగడను విశ్వాంతరాళంతో అనుసంధానం చేస్తాయి.
- అన్ని ప్రాణుల సారమే భూమి అని ఛాందోగ్యోపనిషత్తు బోధిస్తుంది.
- ఇది మానవునికి, ప్రాకృతిక ప్రపంచానికి మధ్య అనుసంధానతను సూచిస్తుంది.
- పర్యావరణాన్ని దోపిడీ చేయడం కాకుండా దాన్ని గౌరవించి, సంరక్షించే జీవనశైలినే ఇది ప్రోత్సహిస్తుంది.

పర్యావరణ చైతన్యానికి నైతిక కోణం

- ఇతర ప్రాణికోటితో నైతికంగా, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని భారతీయ తత్వశాస్త్ర సంప్రదాయాలు సూచిస్తున్నాయి.
- మానవతా సంబంధాలకు రెండు కోణాలున్నాయి. అవి భౌతికం, ఆధ్యాత్మికం. పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించకూడదన్నదే ఆ రెండింటి సారం.
- ఈ నైతికత మూలం అహింస, కరుణ సిద్ధాంతాల్లోనే ఉంది. ప్రాణికోటి అంతటినీ గౌరవంగా చూడాలన్నదే దాని మూల సూత్రం.
- ప్రాచీన శాస్త్రాలు పర్యావరణ పాలన ప్రాధాన్యతను నొక్కి చెబుతున్నాయి. పర్యావరణ కథాంశం చరిత్ర అంతటా ఎందరో గొప్ప రచయితలకు స్ఫూర్తినిచ్చింది. అలాంటి వాటిలో ప్రముఖమైనది కాళిదాస మహాకవి రచించిన 'అభిజ్ఞాన శాకుంతలం'.
- ఇందులో శకుంతల ప్రకృతితో లోతైన అనుబంధం కలిగి ఉంటుంది. ఆమె ప్రకృతిని తనను లాలించే తల్లిగా ఆరాధిస్తుంది.
- ప్రతి ఒక్క చెట్టు, మొక్క పట్ల ఆమె చూపే ప్రేమాభిమానాలు, వాటి దాహార్తిని తీర్చేందుకు నీరు పోయడం వంటి చర్యలన్నీ పర్యావరణతో సామరస్యపూర్వక సహజీవనాన్ని ప్రతిబింబిస్తుంది.
- పర్యావరణ చైతన్యాన్ని మేల్కొల్పడంలో 'ధర్మం' కీలక పాత్ర పోషిస్తుంది. మానవులు నిర్వహించే కార్యకలాపాలన్నీ ప్రాణులపై ప్రభావం చూపిస్తాయి. కాబట్టి వారు పర్యావరణం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అది ప్రోత్సహిస్తుంది.
- నైతిక బాధ్యత సుస్థిర ఆచరణ విధానాలకు దారి తీస్తుంది. భూ మండలంపై తాము నిర్వహిస్తున్న కార్యకలాపాల ప్రభావం ఎలా ఉందన్నది పరిశీలించుకుంటూ ఉండాలని ప్రజలకు సూచిస్తుంది.
- 'కర్మ' సిద్ధాంతం మానవ చర్యల ప్రభావాన్ని ఎత్తి చూపడంతో పాటు పర్యావరణ చైతన్యం ప్రాధాన్యతను తెలియజేస్తుంది.
- హిందువులు భూమిని పవిత్రమైన భాగంగా భావిస్తారు. వారి చర్యల ద్వారా ఏర్పడే కాలుష్యం, అడవుల నిర్మూలన వంటివి పర్యావరనానికి హాని కలిగిస్తాయి.
- విశ్వాంతరాళంలో సమతూకాన్ని దెబ్బతీస్తూ వ్యతిరేక కర్మకు కారణమవుతాయి.
- భారతీయ సంస్కృతులన్నీ ప్రకృతిని తాము అధిపత్యం వహించేందుకు అవకాశం గల వస్తువుగా కాకుండా సజీవ వ్యవస్థగా పరిగణిస్తూ లోతైన పర్యావరణ చైతన్యాన్ని ప్రబోధిస్తున్నాయి.
- ఈ ఆలోచనా ధోరణి ప్రాకృతిక ప్రపంచంలోని అన్ని వ్యవస్థలకు ఆధ్యాత్మికతను ఆపాదిస్తుంది.
- అన్ని సంస్కృతులకు చెందిన బోధనల్లో వైదిక సంప్రదాయం ప్రతిబింబిస్తూ ఉంటుంది. పర్యావరణం పట్ల శాంతి, సామరస్యం, బాధ్యతను గుర్తు చేస్తుంది.

భూమండలం స్వస్థతే మన మనుగడకు మూలం

- ఆధునిక జీవనంలో పురోగమిస్తున్న కొద్ది భారత తత్వశాస్త్రం అందించిన జ్ఞానం మరింత సుస్థిరమైన, సామరస్యపూర్వకమైన సహజీవనానికి బాటలు వేస్తుంది.
- పరస్పర అనుసంధానత, నైతిక బాధ్యత ఇతర ప్రాణుల పట్ల గౌరవభావం అనే సూత్రాలు తత్వశాస్త్ర సిద్ధాంతాలు మాత్రమే కాకుండా ఈ భూమండలం మనుగడకు అత్యంత కీలకమైన సారం అందిస్తాయి.
- సమకాలీన సమాజంలో భారత తత్వశాస్త్రం ప్రబోధించిన ప్రాచీన పరిజ్ఞానాన్ని పునరుత్తేజం పజేసుకుని ఆధునిక జీవనంతో అనుసంధానం చేసుకోవడంలోనే అసలైన సవాలు ఇమిడి ఉంది.
- మానవకోటి, ప్రకృతి మధ్య గల అనుబంధం విచ్ఛిన్నం చేసుకోవడమే ప్రస్తుతం ఏర్పడుతున్న పర్యావరణ, సామాజిక సంక్షోభాలకు మూల కారణం.
- దీన్ని అధిగమించాలంటే ఈ భూమండలం ఆరోగ్యంతోనే ముడిపడి ఉందన్న చైతన్యాన్ని నిద్ర లేపడానికి మానవాళి కృషి చేయాలి.
- సమాజంలో పర్యావరణ చైతన్యం పెంచాలంటే భారత మేధో వ్యవస్థలు అందించిన సుసంపన్నమైన జ్ఞానానికి సంబంధించి చైతన్యవంతమవుతూ ఇతరులను చైతన్యపరచాలి.

'యోజన' సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

నేషనల్ హైవేస్‌లో...

నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, రీజినల్ ఆఫీసర్, మేనేజర్, అడ్వైజర్ తదితరాలు
- **విభాగాలు:** టెక్నికల్, అడ్మినిస్ట్రేషన్, హెచ్ఆర్, రైల్వేస్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జనవరి 31
- **వెబ్‌సైట్:** https://nhlml.org

ఎస్‌బీఐలో....

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** డిప్యూటీ మేనేజర్, ట్రేడ్ ఫైనాన్స్ ఆఫీసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 23
- **వెబ్‌సైట్:** https://bank.sbi

మేనేజర్లు...

ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 31
- **వెబ్‌సైట్:** https://www.iifcl.in

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్-డి : కరెంట్ అఫైర్స్, టెట్- ఫిజిక్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

దేశంలో ఫిరంగి దళాన్ని మొదటిసారి ఉపయోగించినవారు?

గ్రూప్-డి ప్రత్యేకం
చరిత్ర బిట్స్

1. నేను ఒంటరిగా వచ్చాను.. ఒంటరిగా వెళ్తాను' అని అన్న మొఘల్ పాలకుడు?
   1. అక్బర్ 2. బాబర్
   3. ఔరంగజేబ్
   4. బహదూర్‌షా జాఫర్
2. మలి మొఘలుల్లో చివరి పాలకుడు?
   1. రెండో బహదూర్‌షా
   2. రెండో అలంఫీర్
   3. రెండో షా ఆలం
   4. అహ్మద్ షా
3. నాదిర్ షా ఎవరి పరిపాలనా కాలంలో భారతదేశంపై దండయాత్ర చేశాడు?
   1. మహ్మద్‌షా 2. అహ్మద్‌షా
   3. ఫారుక్ సియర్ 4. జహంగీర్ షా
4. ఎర్రకోటను నిర్మించిన శిల్పి ఎవరు?
   1. ఉస్తాద్ పిరా 2. ఉస్తాద్ ఇసా
   3. మహ్మద్ షా 4. హమీద్
5. 'నూరు యుద్ధాల వీరుడు' అనే బిరుదు ఎవరికి ఉంది?
   1. బాబర్
   2. రాణా సంగ్రామ్ సింగ్
   3. దౌలత్ ఖాన్ లౌడీ
   4. ముజఫర్ షా
6. కింది వాటిలో తాజ్‌మహల్ కట్టడాన్ని పోలి ఉంది ఏది?
   1. అక్బర్ సమాధి
   2. జంహంగీర్ సమాధి
   3. హుమాయూన్ సమాధి
   4. బీబీకా మక్బారా
7. దేశంలో ఫిరంగి దళాన్ని మొదటిసారి ఉపయోగించినవారు?
   1. తైమూర్ 2. బాబర్
   3. షేర్ షా సూరి 4. అల్లాఉద్దీన్ ఖిల్జీ
8. కింది వాటిలో అక్బర్ నిర్మాణం కానిది?
   1. పురానా ఖిల్లా 2. ఆగ్రా కోట
   3. లాహోర్ కోట 4. పైవేవీ కావు
9. ఔరంగజేబ్ గోల్కొండను జయించిన సంవత్సరం?
   1. 1687 2. 1787
   3. 1691 4. 1685
10. అక్బర్ కాలంలో పర్షియా భాషలోకి తర్జుమా చేసిన మహాభారతాన్ని ఏమంటారు?
   1. మహాభారత్ నామా
   2. ఇక్బాల్ నామా
   3. రజబ్ నామా
   4. సకినత్- ఉల్- ఔలియా
11. మూడో పానిపట్ యుద్ధం జరిగిన నాటికి మొఘల్ చక్రవర్తి?
   1. రెండో అలంఫీర్
   2. రెండో బహదూర్ షా
   3. రెండో షా ఆలం
   4. పై ఎవరూ కాదు
12. జిజియా పన్నును మరలా రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
   1. ఫారూక్ సియర్
   2. ఒకటో బహదూర్ షా
   3. మహ్మద్ షా
   4. రెండో బహదూర్ షా
13. కింది వాటిలో ఏది సరిగా జతపరచబడలేదు?
   1. బాబర్- కాబూల్
   2. హుమాయూన్-ఢిల్లీ
   3. అక్బర్- సికింద్రా
   4. జహంగీర్-కాందహార్
14. మొగల్ చక్రవర్తులను కాల క్రమంలో అమర్చండి?
   ఎ. ఔరంగజేబ్
   బి. రెండో బహదూర్ షా
   సి. బాబర్
   డి. రెండో అలంఫీర్
   1. ఎ, సి 2. బి, డి
   3. సి, ఎ, డి, బి 4. డి, బి, ఎ, సి
15. ఈస్ట్ ఇండియా ప్రారంభమైనప్పుడు భారతదేశ పాలకుడు?
   1. ఔరంగజేబ్ 2. అక్బర్
   3. జహంగీర్ 4. హుమాయూన్

సమాధానాలు

1. 4	2.1	3.1	4. 4
5. 2	6.4	7.2	8. 4
9. 1	10.3	11.3	12. 2
13.4	14.3	15.2	

1. ఇండియాలో ప్రభుత్వ సేవా- వ్యవస్థను ప్రవేశపెట్టినవారు?
   1. హేస్టింగ్స్ 2. బెంటిక్
   3. లిట్టన్ 4. కారన్‌వాలీస్
2. జనరల్ సర్వీస్ ఎన్లిస్ట్‌మెంట్ యాక్ట్ 1856ను ఎవరు ప్రవేశపెట్టారు?
   1. లార్డ్ డల్హౌసీ 2. లార్డ్ మింటో
   3. లార్డ్ మేయో 4. లార్డ్ కానింగ్
3. కింది వాక్యాల్లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1858కి సంబంధించినది కానిది ఏది?
   1. బోర్డ్ ఆఫ్ కంట్రోల్‌ను రద్దు చేయడం
   2. కోర్టు డైరెక్టర్లను ఉంచడం
   3. ఇండియాకు సెక్రటరీ ఆఫ్ స్టేట్‌ను నియమించడం
   4. గవర్నర్ జనరల్ వైస్రాయ్ అని పేరు మార్చడం
4. ఇండియాలో ఏ ప్రదేశం నుంచి మొదటి రైలు ప్రారంభించారు?
   1. బాంబే నుంచి థానే వరకు
   2. బాంబే నుంచి ఢిల్లీ వరకు
   3. బాంబే నుంచి నాగపూర్ వరకు
   4. కలకత్తా నుంచి సూరత్ వరకు
5. ఎవరి కాలంలో ఇండియాకు మొదటి రైలు మార్గం, టెలిగ్రాఫ్ లైను ప్రారంభించారు?
   1. లార్డ్ మింటో 2. లార్డ్ కానింగ్
   3. లార్డ్ ఆక్లాండ్ 4. లార్డ్ డల్హౌసీ
6. ఇండియాలో ఏ సంవత్సరంలో మొదటి రైలు ప్రారంభించారు?
   1. 1851 2. 1852
   3. 1853 4. 1854
7. ఇండియాలో ఆంగ్లం ఉన్నత విద్యా మాధ్యమంగా ఎవరి కాలంలో ప్రారంభమైంది?
   1. లార్డ్ విలియం బెంటిక్
   2. లార్డ్ డల్హౌసీ
   3. లార్డ్ ఎలెన్‌బరో
   4. లార్డ్ ఆక్లాండ్
8. పత్రికలకు విముక్తి కలిగించిన వాలీగా ఎవరిని చెప్పుకొంటారు?
   1. సర్ ఛార్లెస్ మెట్‌కాఫ్
   2. లార్డ్ ఆక్లాండ్
   3. లార్డ్ హార్డింజ్
   4. లార్డ్ విలియం బెంటిక్
9. ఇండియాకి మొదటి గవర్నర్ జనరల్?
   1. లార్డ్ బార్లో
   2. లార్డ్ మింటో
   3. లార్డ్ కానింగ్
   4. లార్డ్ విలియం బెంటిక్
10. ఇండియాకు ఆఖరి గవర్నర్ జనరల్, మొదటి వైస్రాయ్?
   1. లార్డ్ మింటో 2. లార్డ్ మేయో
   3. లార్డ్ లారెన్స్ 4. లార్డ్ కానింగ్
11. బ్రిటిష్ ఇండియాకు మొదట గవర్నర్ జనరల్?
   1. వారెన్ హేస్టింగ్స్ 2. కారన్‌వాలీస్
   3. రిప్పన్ 4. బెంటిక్
12. బెంగాల్ గవర్నర్‌ను 'బెంగాల్ గవర్నర్ జనరల్'గా మార్చిన చట్టం ఏది?
   1. 1773 రెగ్యులేటింగ్ చట్టం
   2. 1784 పిట్స్ ఇండియా చట్టం
   3. 1813 చార్టర్ చట్టం
   4. 1833 చార్టర్ చట్టం
13. దేశంలో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపనకు పునాది వేసిన యుద్ధం ఏది ?
   1. బక్సార్ యుద్ధం
   2. ప్లాసీ యుద్ధం
   3. మరాఠా యుద్ధం
   4. మైసూర్ యుద్ధం

14. కింది వాటిని జతపరచండి?

1. క్లైవ్	ఎ. రాజ్యసంక్రమణ సిద్ధాంతం
2. వారన్ హేస్టింగ్స్	బి. దొంగల అణచివేత
3. విలియం బెంటిక్	సి. ప్లాసీ యుద్ధం
4. లార్డ్ వెల్లస్లీ	డి. ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్
5. లార్డ్ డల్హౌసీ	ఇ. సైన్య సహకార పద్ధతి

   1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ 2. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
   3. 1-సి, 2-డి, 3-బి, 4-ఇ, 5-ఎ 4. 1-ఇ, 2-సి, 3-ఎ, 4-బి, 5-డి
15. కింది వాటిలో సరికాని జత ఏది?
   1. స్థానిక స్వపరిపాలన పిత- రిప్పన్
   2. రైతు బాంధవుడు - కర్జన్
   3. ఆధునిక భారత నిర్మాత- డల్హౌసీ
   4. భారత్‌లో సివిల్ పాలనకు పునాదులు వేసింది- కారన్‌వాలీస్
16. భారతదేశంలో హత్యకు గురైన వైస్రాయ్ ఎవరు?
   1. లార్డ్ లాన్స్‌డేన్ 2. లార్డ్ లిన్‌లిత్‌గో
   3. లార్డ్ మేయో 4. లార్డ్ హార్డింజ్
17. బెంగాల్ గవర్నర్‌ను భారత గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
   1. 1793 2. 1833
   3. 1813 4. 1853
18. గవర్నర్ జనరల్స్ యుద్ధాల్లో సరికానిది ఏది?
   1. మొదటి మహారాష్ట్ర యుద్ధం- వారన్ హేస్టింగ్స్
   2. 2వ మైసూర్ యుద్ధం- కారన్‌వాలీస్
   3. మొదటి సిక్కు యుద్ధం- లార్డ్ హార్డింజ్, లార్డ్ లాన్స్‌డేన్
   4. మొదటి బర్మా యుద్ధం- లార్డ్ అమహర్స్ట్
19. మాల్వా, బొంబాయిల మధ్య నల్లమందు వ్యాపారాన్ని చట్టబద్ధం చేసిందెవరు?
   1. విలియం బెంటింగ్
   2. సర్ జార్జిబర్లో
   3. లార్డ్ మింటో
   4. చార్లెస్ మెట్‌కాఫ్
20. గవర్నల్ జనరల్స్- చట్టాలు జతపరచండి.

1. విధవా వివాహ చట్టం	ఎ. బెంటింగ్
2. పత్రికా స్వాతంత్ర్య అపహరణ చట్టం	బి. రిప్పన్
3. స్థానిక స్వపరిపాలన చట్టం	సి. కర్జన్
4. విశ్వ విద్యాలయాల చట్టం	డి. డల్హౌసీ
5. సతీ సహగమన నిషేధ చట్టం	ఇ. లిట్టన్

   1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ 2. 1-డి, 2-ఇ, 3-బి, 4-సి, 5-ఎ
   3. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ 4. 1-ఇ, 2-సి, 3-ఎ, 4-బి, 5-డి
21. భారతదేశ చివరి గవర్నర్ జనరల్, ప్రథమ వైస్రాయ్ ఎవరు?
   1. వారన్ హేస్టింగ్స్ 2. కానింగ్
   3. లార్డ్ లాన్స్‌డేన్ 4. లార్డ్ ఆక్లాండ్
22. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
   1. హంటర్ కమిషన్- రిప్పన్
   2. ఫ్రీజర్ కమిషన్- కర్జన్
   3. స్ట్రాచీ కమిషన్- లిట్టన్
   4. పైవేవీ కాదు
23. మైసూర్ రాజ్యంలో వడయారు వంశస్థులకు తిరిగి అప్పగించిన వైస్రాయ్ ఎవరు?
   1. రిప్పన్ 2. లిట్టన్
   3. జాన్‌షోర్ 4. కర్జన్
24. కింది వాటిలో సరైన జతను గుర్తించండి?
   1. 1801లో హైదరాబాద్ నిజాం సైన్య సహకార సంధికి అంగీకరించాడు
   2. 1802 బేసిన్ సంధితో పీష్వా, సైన్య సహకార సంధిని అంగీకరించాడు
   3. 1803లో మొఘల్ చక్రవర్తి షా ఆలం సైన్య సహకార సంధిని అంగీకరించాడు
   4. పైవన్నీ
25. ఈస్ట్ ఇండియా కంపెనీ గుత్తాధికారాన్ని రద్దు చేసిన చట్టం ఏది?
   1. 1813 2. 1833
   3. 1853 4. 1793
26. కింది వాటిలో సరైనవి ఏవి?
   1. డల్హౌసీ-1857 తిరుగుబాటుకు కారణం
   2. కర్జన్-వందేమాతర ఉద్యమానికి కారణం
   3. రిప్పన్-ఇల్బర్ట్ బిల్లు వివాదం
   4. లార్డ్ హేస్టింగ్స్- 1818లో పీష్వా పదవి రద్దు
   1. 1, 2, 3 2. 2, 3, 4
   3. 1, 2, 3, 4 4. 1, 4
27. భారతీయుల్లో విద్యా వ్యాప్తికి లక్ష రూపాయలు కేటాయించిన చట్టం ఏది?
   1. 1773 2. 1793
   3. 1813 4. 1833
28. జాతీయ కాంగ్రెస్ స్థాపన సమయానికి భారత వైస్రాయ్ ఎవరు?
   1. రిప్పన్ 2. లిట్టన్
   3. హార్డింజ్ 4. డఫ్రిన్
29. సైన్య సహకార సంధిని అంగీకరించిన మొదటి స్వదేశీ పాలకుడు ఎవరు?
   1. హైదరాబాద్ నిజాం
   2. మొఘల్ చక్రవర్తి
   3. అయోధ్య నవాబు 4. పీష్వా
30. కింది ఏ చట్టం గవర్నర్ జనరల్‌కు వీటో అధికారాన్ని కల్పించింది?
   1. 1784 పిట్స్ ఇండియా చట్టం
   2. 1793 చార్టర్ చట్టం
   3. 1753 చార్టర్ చట్టం
   4. 1833 చార్టర్ చట్టం
31. భారతదేశానికి ప్రథమ బ్రిటిష్ వైస్రాయ్?
   1. లార్డ్ కానింగ్ 2. లార్డ్ బెంటిక్
   3. లార్డ్ కారన్‌వాలీస్ 4. లార్డ్ వెల్లస్లీ
32. వైస్రాయ్ అంటే రాజ్యధిపతికి వ్యక్తిగత?
   1. సేవకుడు 2. ప్రతినిధి
   3. సహాయకుడు 4. పరిపాలకుడు
33. స్థానిక స్వతంత్ర ప్రభుత్వానికి తండ్రిగా పేరు గాంచినవారు ఎవరు?
   1. లార్డ్ మేయో
   2. లార్డ్ మింటో
   3. లార్డ్ రిప్పన్ 4. లార్డ్ డఫ్రిన్
34. ఎవరి కాలంలో దండయాత్ర జరిగింది?
   1. లార్డ్ కర్జన్ 2. లార్డ్ మింటో
   3. లార్డ్ రీడింగ్ 4. లార్డ్ ఇర్విన్

సమాధానాలు

1.4	2. 1	3.1	4.1
5.4	6. 3	7.1	8.1
9.4	10. 4	11.1	12.1
13.2	14. 3	15.4	16.3
17.2	18. 2	19.1	20.2
21.2	23. 1	24.4	25.2
26.3	27. 3	28.4	29.1
30.2	31. 1	32. 2	33. 3
34. 4			

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్